క్లుప్తంగా

ఎల్‌వోసీ అందజేత



ఎల్‌వోసీ పత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన జాశ్విత అనారోగ్యంతో హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చేరింది. ఆరోగ్య ఖర్చుల నిమిత్తం సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ.1,40,000 ఎల్‌వోసీని శనివారం మండలంలోని శివపల్లిలోని తన నివాసంలో ఎమ్మెల్యే విజయరమణారావు జాశ్విత కుటుంబ సభ్యులకు అందజేశారు. సుల్తాన్‌పూర్ మాజీ సర్పంచ్ అర్షనపల్లి వెంకటేశ్వర్‌రావు, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దుగ్యాల సంతోష్‌రావు ఉన్నారు.

మహిళల చట్టాలపై అవగాహన

పెద్దపల్లిరూరల్: ఎవరైనా వేధింపులకు గురిచేసినా.. సెల్‌ఫోన్‌లో అసభ్యకరంగా మాట్లాడినా వరకట్నం కోసం వేధించే వారికి అండగా ఉండేందుకు అనేక చట్టాలున్నాయని సఖి కోఆర్డినేటర్ స్వప్న, లీగల్ కౌన్సిలర్ సుమతి అన్నారు. పెద్దపల్లిలోని గాయత్రీ డిగ్రీ, పీజీ కాలేజీలో శనివారం మహిళల చట్టాలపై అవగాహన కల్పించారు. విద్యాసంస్థల అధినేత అల్లెంకి శ్రీనివాస్, ప్రిన్సిపాల్ రవీందర్ అధ్యాపకులు ఉన్నారు.

అల్ఫోర్స్‌లో మాక్ అసెంబ్లీ



సుల్తానాబాద్: పట్టణంలోని అల్ఫోర్స్ పాఠశాలలో 7, 8 తరగతి విద్యార్థులకు శనివారం నిర్వహించిన మాక్ అసెంబ్లీ నిర్వహించారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం అసెంబ్లీలో జరిగే విధివిధానాలను తెలియజేస్తూ అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎం, గవర్నర్, ప్రతిపక్ష నేతల తీరును చర్చా విధానంపై అవగాహన కల్పించేందుకు మాక్ అసెంబ్లీ నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపకులు ఉన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో వనమహోత్సవం



నాటిన మొక్కకు నీళ్లు పోస్తున్న ప్రిన్సిపాల్

పెద్దపల్లిరూరల్: వనమహోత్సవంలో భాగంగా ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీ నర్సయ్య శనివారం పండ్లు, పూల మొక్కలు నాటారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు మురళి, నారాయణ పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



పతకాలు సాధించిన విద్యార్థులు

గోదావరిఖనిటౌన్: ఎన్టీపీసీ జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఇటీవల ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో స్థానిక ఎల్బీనగర్‌లోని ఇండో అమెరికన్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. ఖోఖోలో రామ్‌చరణ్, మల్లిక, వర్మ, రవి, కిరణ్, అలేఖ్య ప్రథమ స్థానం సాధించారు. అథ్లెటిక్స్‌లో దివ్య, భవ్య, సందేశ్ రాణించారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను రామగుండం మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య, పాఠశాల డైరెక్టర్ హేమలత, ప్రిన్సిపాల్ శ్రీనివాస్, పీఈటీ నర్సింగరావు అభినందించారు.

ఆర్థికసాయం అందజేత



నగదు అందజేస్తున్న తోటి స్నేహితులు

కమాన్‌పూర్: మండలంలోని గుండారం పరిధిలోని రాజాపూర్‌కు చెందిన మధు ఇటీవల మృతి చెందాడు. కాగా మధు సోదరుడు సాగర్‌తో పదో తరగతి వరకు చదువుకున్న తోటి స్నేహితులు శనివారం రూ.20వేలు అందజేశారు. మరో స్నేహితుడు నాగరాజు తండ్రి లింగాస్వామి మృతి చెందగా వారి కుటుంబానికి నిత్యావసరాలు అందజేశారు. రఫీక్, లక్ష్మణ్, నాగరాజు, నరేశ్, కృష్ణ, అనుదీప్, కార్తిక్, సతీశ్, మహేందర్, కోటేశ్ పాల్గొన్నారు.

రుణమాఫీ కోసం బారులు తీరిన రైతులు

- రైతువేదికల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చు: వ్యవసాయ అధికారులు





సుల్తానాబాద్ కార్యాలయంలో దరఖాస్తులు ఇచ్చేందుకు బారులు తీరిన రైతులు

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయానికి రైతులు శనివారం బారులు తీరారు. తెల్లరేషన్ కార్డు లేని వారు రుణమాఫీ కాలేదని, అందరికీ రుణమాఫీ కావాలని దరఖాస్తు చేసేందుకు కార్యాలయానికి చేరుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తెల్లరేషన్ కార్డు లేని వారందరికీ వ్యక్తిగత డిక్లరేషన్‌తో పాటు కార్యదర్శి ధృవీకరించాలని సూచించింది. దీంతో గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులతో పాటు రుణమాఫీ బ్యాంక్ అకౌంట్ నెంబర్, ఆధార్ కార్డు, కుటుంబ సభ్యులు రుణమాఫీ కాలేదని ధృవీకరణ చేస్తూ వ్యవసాయ అధికారి ముందు ఫొటో దిగాలి. దీంతో పలు గ్రామాల రైతులు కార్యాలయానికి చేరుకొని గంటల కొద్దీ నిరీక్షించారు. దరఖాస్తు చేసుకునేందుకు గడువు ఉందని రైతులు రైతువేదికల వద్దకు వెళ్లి దరఖాస్తు చేసుకోవచ్చని మండల వ్యవసాయ అధికారి డేవిడ్ రాజు పేర్కొన్నారు.

దరఖాస్తుల స్వీకరణ

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో శనివారం రుణమాఫీ కాని రైతుల నుంచి కుటుంబసభ్యుల వివరాలు, ఆధార్‌కార్డు వివరాలతో దరఖాస్తులను వ్యవసాయ శాఖ అధికారులు స్వీకరించారు. సుల్తాన్‌పూర్‌తోపాటు పలు గ్రామాల నుంచి 120 మంది రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. కార్యక్రమంలో ఏవో ఎం.ఉమాపతి, ఏఈవోలు సురేశ్, నరేశ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు స్వాగతం



రామగుండం: అభివాదం చేస్తున్న డిప్యూటీ సీఎం



పెద్దపల్లిరూరల్: క్యాంపు కార్యాలయంలో..



సుల్తానాబాద్: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను సన్మానిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

రామగుండం: రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో వివిధ అభివృద్ధి పనుల శంకుస్థాపన నిమిత్తం శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రోడ్డు మార్గం ద్వారా రామగుండం చేరుకున్నారు. ఆయనతో పాటు వివిధ శాఖల మంత్రులకు రామగుండం బైపాస్ రోడ్డు వద్ద స్థానిక ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌ఠాకూర్ ఆధ్వర్యంలో క్రేన్ సాయంతో గజమాల వేసి స్వాగతం పలికారు.

సుల్తానాబాద్: మండల కేంద్రంలోని రాజీవ్ రహదారిపై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కకు పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్వాగతం పలికి సన్మానం చేశారు. శనివారం రామగుండంకు వెళ్తుండగా సుల్తానాబాద్‌లో కాంగ్రెస్ నాయకులతో స్వాగతం పలికారు.

పెద్దపల్లిరూరల్: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌కు శనివారం పార్టీశ్రేణులు స్వాగతం పలికారు. వారంతా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాసేపు ఆగారు.

జ్యోతినగర్: డిప్యూటీ సీఎం శనివారం ఎన్టీపీసీ రామగుండం రాజీవ్ రహదారి మేడిపల్లి సెంటర్‌కు రాగా ఎన్టీపీసీ కాంగ్రెస్ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో స్వాగతం పలికారు.

బాధిత కుటుంబానికి పరామర్శ



పరామర్శిస్తున్న సీఅండ్ఎండీ బలరాం నాయక్

రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2లో ఇటీవల జరిగిన గని ప్రమాదంలో సింగరేణి కార్మికుడు ఉప్పుల వెంకటేశ్వర్లు మృతి చెందిన విషయం తెలిసిందే. అతని కుటుంబాన్ని శనివారం సింగరేణి సీఅండ్ఎండీ నునావత్ బలరాం నాయక్ పరామర్శించారు. వెంకటేశ్వర్లు కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఆర్జీ–3 ఇన్‌చార్జి జీఎం రాధాకృష్ణ, ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి, వివిధ యూనియన్ల నాయకులు మిర్యాల రాజిరెడ్డి, మంత్రి ఓదెలు, సందెల కుమార్, రామిండ్ల మనోహర్, ఇసంపల్లి రమేశ్, వై.వి.రావు, దుండె రాజేందర్, రమేశ్, చారి, రాజ్‌కుమార్‌గౌడ్ పాల్గొన్నారు.

ఓసీపీ–1 సందర్శన



క్వారీని పరిశీలిస్తున్న జీఎం మనోహర్

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 పరిధిలోని ఓసీపీ–1 ప్రాజెక్టును కార్పొరేట్ ఎన్విరాన్‌మెంట్ జీఎం మనోహర్ శనివారం పరిశీలించారు. వ్యూపాయింట్ ద్వారా క్వారీని పరిశీలించి సూచనలు చేశారు. ప్రాజెక్టు అధికారి రాధాకృష్ణ, మేనేజర్ ఉదయ్‌హరిజన్ ఉన్నారు.

జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక



విద్యార్థులతో కరస్పాండెంట్ ఇస్మాయిల్

పాలకుర్తి: మండలంలోని జీడీనగర్ గ్రామ పంచాయతీ పరిధిలో గల యూనివర్సల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు వివిధ విభాగాలలో జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల కరస్పాండెంట్ ఇస్మాయిల్ తెలిపారు. ఈనెల 28, 29, 30 తేదీల్లో ఎన్టీపీసీలో జరిగిన ఎస్‌జీఎఫ్ జోనల్‌స్థాయి పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థులు కె.శ్రావణ్, బి.రాజేశ్, కె.రంజిత్, ఎం.హర్షవర్ధన్, జి.శివరామ్, పి.తనుష్, బి.సాయి, అక్షయ్, అరవింద్ కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హెచ్ఎం.అఫ్జల్, పీఈటీ సంతోష్, ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు.

కార్మికుడికి సన్మానం



రామగిరి: ఆర్జీ–3 పరిధిలోని ఓసీపీ–2లో విధులు నిర్వహించిన సింగరేణి కార్మికుడు వేముల వెంకటేశ్వర్లు ఇటీవల ఉద్యోగ విరమణ పొందారు. శనివారం సింగరేణి అధికారులు, పద్మశాలి సంఘం, ఐఎన్‌టీయూసీ, కాంగ్రెస్ నాయకులు ఆయనను సన్మానించారు. మేనేజర్ రామరావు, అధికారులు నాగేశ్వరరావు, నాగరాజు, మురళి, నాయకులు ఎండీ మంజూర్, కొలిపాక సత్తయ్య, కొలిపాక సారయ్య, కోట రవీందర్‌రెడ్డి, సందెల కుమార్, రాజమౌళి, రామస్వామి పాల్గొన్నారు.

తప్పుల్లేకుండా ఓటరు జాబితా సిద్ధం చేయాలి



జాబితా పరిశీలిస్తున్న ఎంపీడీవో శైలజారాణి

రామగిరి: స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం వార్డులు, గ్రామ పంచాయతీల వారీగా ఎలాంటి తప్పులు లేకుండా బీఎల్‌వోలు ఓటరు జాబితా సిద్ధం చేయాలని ఎంపీడీవో శైలజారాణి ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాల వారీగా జరుగుతున్న ఓటరు జాబితాను పరిశీలించారు. వార్డుల విభజన, పంచాయతీ ఓటరు లిస్ట్‌లో కుటుంబ సభ్యులంతా ఒకే వరుస క్రమంలో ఉండేలా చూసుకోవాలని బీఎల్‌వోలకు సూచించారు. వచ్చే నెల 6న గ్రామ పంచాయతీల్లో విడుదల చేస్తామని, తర్వాత మండల స్థాయిల్లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశం ఏర్పాటు చేసి సలహాలు, సూచనలు స్వీకరిస్తామని తెలిపారు. ఎంపీవో ఉమేశ్, జూనియర్ అసిస్టెంట్ కవిత, షరీఫ్, ఆపరేటర్లు వెంకటేశ్, కార్యదర్శులు, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

● **సింగరేణి ఎక్స్‌ప్లోజివ్ జీఎంగా భైద్య**

గోదావరిఖని: సింగరేణి ఎక్స్‌ప్లోజివ్ జీఎంగా భైద్యాను నియమిస్తూ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు శనివారం ఉత్తర్వులిచ్చారు. ఆర్జీ–1 ఏరియా సేఫ్టీ ఇన్‌చార్జిగా పనిచేస్తున్న భైద్యకు పదోన్నతి కల్పిస్తూ కార్పొరేట్ ఎక్స్‌ప్లోజివ్ జీఎంగా బదిలీ చేశారు.

● **ఆయుర్వేద మాత్రల పంపిణీ**

సుల్తానాబాద్: పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో శనివారం విద్యార్థులకు వికాస తరంగిణి ఆధ్వర్యంలో రోగ నిరోధక శక్తి ఆయుర్వేద మాత్రలు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గాజుల లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● **ఆలయాల్లో పూజలు**

పెద్దపల్లిరూరల్: శ్రావణమాస ఆఖరి శనివారం ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. పట్టణంలోని అమర్‌నగర్, కలెక్టరేట్ ఆవరణలో గల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాల్లో జరిగిన పూజల్లో భక్తులు పాల్గొన్నారు. అలాగే శ్రీలక్ష్మిగణపతి సంతోషిమాత, హనుమాన్, శివాలయాల్లో పూజలు చేశారు.

● **ఉపాధ్యాయులకు శిక్షణ**

జూలపల్లి: విద్యార్థుల్లో భాషా గణిత సామర్థ్యాలు పెంచేందుకు ఉపాధ్యాయులకు ఎఫ్ఎల్ఎన్ పై జూలపల్లి బాలుర ఉన్నత పాఠశాల, తేలుకుంట ఉన్నత పాఠశాల పరిధిలోని స్కూల్ కాంప్లెక్సు పరిధిలోని ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణను శనివారం ఎంఈవో కవిత ప్రారంభించారు.

● **వాహనాల తనిఖీ**

ఓదెల: పొత్కపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని పొత్కపల్లి, శానగొండ గ్రామాల్లో ఏఎస్సై సుధాకర్ ఆధ్వర్యంలో శనివారం వాహనాలను తనిఖీ చేశారు.

● **దళిత మహిళలపై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి**

గోదావరిఖనిటౌన్: సింగరేణి దళిత కార్మికురాలు జనగామ స్వప్నను కులం పేరుతో దూషించి దాడి చేసిన సీపీఐ నాయకుడు మడ్డి ఎల్లయ్య అతని కొడుకు, అనుచరులను అరెస్ట్ చేయాలని శనివారం గోదావరిఖనికి వచ్చిన డిప్యూటీ సీం బట్టి విక్రమార్కకు సింగరేణి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. దళిత మహిళపై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు, హత్యాయత్నం కేసు నమోదు చేసి బాధితురాలికి న్యాయం చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. వినతి పత్రం అందించిన వారిలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బొంకూరి మధు, నాయకులు కాంపెల్లి సతీశ్, పులి మోహన్, జనగామ నర్సయ్య, బూడిద మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

● **ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్‌సీసీ సెలక్షన్స్**

గోదావరిఖనిటౌన్: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు శనివారం కళాశాలలో ఎన్‌సీసీ కరీంనగర్ బెటాలియన్ అధికారులు సెలక్షన్స్ నిర్వహించారు. విద్యార్థుల ఎత్తు, బరువు, శారీరక దృఢత్వం పోటీలు నిర్వహించి ఎంపిక చేశారు. కళాశాల ప్రిన్సిపల్ జైకిషన్ ఓజా, ఎన్‌సీసీ నాయబ్ సుబేదార్ రమేశ్, హవల్దార్ ఆదినాథ్, అధికారి భూక్యా తిరుపతి పాల్గొన్నారు.

● **టీచర్లకు శిక్షణ తరగతులు**

కాల్వశ్రీరాంపూర్: స్థానిక ఎంఆర్‌సీ భవనంలో శనివారం స్కూల్ కాంప్లెక్స్ శిక్షణ తరగతులు నిర్వహించారు. సమగ్ర శిక్షణ అకడమిక్ మానిటరింగ్ అధికారి డాక్టర్ పీఎం షైక్ మాట్లాడారు.

● **హనుమాన్ ఆలయంలో అన్నదానం**

రామగిరి: మండలంలోని నాగెపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో శనివారం అన్నదానం నిర్వహించారు. శ్రావణ శనివారం, శని త్రయోదశి సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి పూజలు చేశారు. ఆలయ అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో శనీశ్వరునికి అభిషేకాలు నిర్వహించారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణగౌడ్, మాజీ సర్పంచ్ కొండవేన ఓదెలు, ఆలయ కమిటీ చైర్మన్ వేగోలపు శ్రీనివాస్, గద్దల శంకర్, బొడ్డు తిరుపతి, వేగోలపు కాంత్, రాజు, కొండవేన ప్రభాకర్, పొన్నం రవి పాల్గొన్నారు.

● **మోడల్ స్కూల్‌లో ఫ్రెషర్స్ డే**

ముత్తారం: మండలంలోని ధర్యాపూర్ మోడల్ స్కూల్‌లో శనివారం ఫ్రెషర్స్ డే నిర్వహించారు. విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మోడల్ స్కూల్‌లో చదివిన అడవిశ్రీరాంపూర్‌కు చెందిన కె.అర్చన వెటర్నరీ కోర్సులో చేరినందుకు ఆ విద్యార్థిని, తండ్రిని ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి సన్మానించారు.

● **సీపీఎస్ విధానం రద్దు చేయాలి**

కాల్వశ్రీరాంపూర్: సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాల్వశ్రీరాంపూర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయులు శనివారం భోజన విరామ సమయంలో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు.

● **ఆర్ఎంపీ, పీఎంపీల నిరసన**

ధర్మారం: ఆర్ఎంపీ, పీఎంపీపై టీఎస్ఎంసీ అవలంబిస్తున్న వైఖరికి నిరసనగా మండల కేంద్రంలో శనివారం వారు నిరసన వ్యక్తం చేశారు. ఆర్ఎంపీ, పీఎంపీ అసోసియేషన్ మండల అధ్యక్షుడు మునీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి సామల సత్యనారాయణ, కోశాధికారి కుంటూరు ప్రతాప్, నాయకులు కుమార్, అప్పని గోపాల్, బైరి రమేశ్, నర్సింహచారి, రామస్వామి, మేడిపల్లి లక్ష్మణ్, సంజీవ్, స్వామి పాల్గొన్నారు.

● **ఓటరు జాబితా ఆన్‌లైన్‌లో నమోదు**

జూలపల్లి: రెండు నెలల్లో జరగనున్న పంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగవంతంగా నడుస్తోంది. గ్రామాల వారీగా ఓటరు జాబితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన వెబ్‌సైట్లో పంచాయతీ ఆపరేటర్లు అప్‌లోడ్ చేస్తున్నారు. గ్రామాల్లోని వార్డుల వారీ జాబితాను తయారు చేసి కంప్యూటర్లలో అప్‌లోడ్ చేస్తున్నారు. కంప్యూటరీకరణను ఎంపీడీవో పద్మజ, ఎంపీవో అనిల్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారు.



ముత్తారం: ముత్తారం నుంచి మంథనికి వెళ్లే ప్రధాన అర్అండ్‌బీ రోడ్డు పరిస్థితి అధ్వానంగా మారింది. మండలంలోని మానేరు ఇసుక క్వారీల లారీలతో రోడ్డు పొడవునా అడుగడుగునా గుంతలు ఉండటంతో వాహనాదారులు ప్రయాణమే నరకంగా ఉందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కనీసం గుంతలో మట్టి పోసి చదును చేసి వాహనాదారులను ప్రమాదాల నుంచి కాపాడాలని స్థానికులు కోరుతున్నారు.

వాట్సప్ చేయండి..

మా ఫోన్ నంబర్: 94403 81258

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

ఉద్యోగులకు విరమణ తప్పనిసరి



మొక్క నాటుతున్న ఉద్యోగి కుటుంబ సభ్యులు

జ్యోతినగర్: ఎన్టీపీసీ సంస్థలో విధుల్లో చేరిన నాటి నుంచి సంస్థ అభివృద్ధి కోసం అహర్నిషలు కృషి చేసే ప్రతీ ఉద్యోగికి విరమణ తప్పనిసరి అని ఎన్టీపీసీ రామగుండం తెలంగాణ ప్రాజెక్టు జనరల్ మేనేజర్ సంజీవ్‌కుమార్ సాహు అన్నారు. పర్మనెంట్ టౌన్‌షిప్‌లోని ఎకో పార్కులో ఉద్యోగ విరమణ పొందుతున్న చంద్ర టీవీఆర్, సుదర్శనస్వామి, ఈశ్వరయ్య, శంకరయ్య, అయిలయ్య, డి.శంకరయ్య, సత్యనారాయణ, పురుషోత్తం రాజు, చంద్రమౌళి, ఆదినారాయణతో పాటు వారి కుటుంబసభ్యులతో కలిసి శనివారం మొక్కలు నాటించారు. ఉద్యోగ గుర్తింపు వర్కింగ్ ప్రెసిడెంట్ వేముల కృష్ణయ్య, ప్రధాన కార్యదర్శి ఆరెపల్లి రాజేశ్వర్, ఉద్యోగులు, వివిధ యూనియన్లకు చెందిన నాయకులు పాల్గొన్నారు.

సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందజేస్తున్న సీతారామయ్య

గోదావరిఖని: సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఏఐటీయూసీ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య కోరారు. శనివారం గోదావరిఖనికి వచ్చిన ఆయనకు వినతిపత్రం అందజేశారు. కార్మికుల సమస్యలు చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్నాయన్నారు. సింగరేణి జెన్‌కో బకాయిలు వెంటనే చెల్లించాలని చూడాలని కోరారు.

ఆర్టిజన్స్‌ను క్రమబద్ధీకరించాలి

రామగుండం: రాష్ట్రవ్యాప్తంగా ఉన్న జెన్‌కో విద్యుత్ కేంద్రాల్లో విధులు నిర్వహిస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించి వేతన చట్టం అమలు చేయాలని కోరారు. శనివారం పట్టణంలోని బీ–థర్మల్ సందర్శనకు వచ్చిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు హెచ్43 వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రతినిధులు మహ్మద్ మొహిన్, అఫ్సర్ వినతిపత్రం అందజేశారు.

నూతన విద్యుత్ కేంద్ర నిర్మాణం జెన్‌కోకు అప్పగించండి



ప్లకార్డులతో వివిధ సంఘాల ప్రతినిధుల నిరసన

రామగుండం: రామగుండం కేంద్రంగా నిర్మించే 800 మెగావాట్ల సామర్థ్యం గల నూతన విద్యుత్ కేంద్రం నిర్మాణ బాధ్యతలు జెన్‌కో సంస్థకు అప్పగించాలని స్థానిక కార్పొరేటర్ కౌశిక లత కోరారు. శనివారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు వినతిపత్రం అందజేశారు.

విద్యుత్ కేంద్రం ఏర్పాటులో సింగరేణి భాగస్వామ్యం వద్దు

రామగుండం: రామగుండం కేంద్రంగా నిర్మించే ప్రతిపాదిత విద్యుత్ కేంద్రంలో సింగరేణి భాగస్వామ్యం ఉండడంతో స్థానిక నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు సన్నగిల్లే అవకాశం ఉంటుందని వివిధ సంఘాల ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక ప్రయివేటు ఫంక్షన్ హాల్‌లో శనివారం సమావేశం నిర్వహించి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ప్లకార్డులతో నిరసన తెలిపారు. రామగుండంలో నిర్మించే నూతన విద్యుత్ కేంద్రాన్ని జెన్‌కో నిధులతో కాకుండా సింగరేణి భాగస్వామ్యంతో నిర్మించడంతో కేవలం అతి స్వల్పంగా కాంట్రాక్టు ఉద్యోగావకాశాలు ఉంటాయన్నారు. ఇదే తరహాలో మంచిర్యాల జిల్లా జైపూర్‌లో ఉన్న సింగరేణి విద్యుత్ కేంద్రంలో గరిష్టంగా స్థానికులకు 30శాతం కాంట్రాక్టు కార్మికులకు ఉపాధి లభించలేదని గుర్తు చేశారు. అంతేకాకుండా సింగరేణి భాగస్వామ్యం ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వ అజమాయిషీ కొరవడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై ప్రభుత్వం పునరాలోచన చేయాలని కోరారు. ఈ నిరసనలో బీఆర్ఎస్ కార్మిక సంఘం ప్రతినిధి కౌశిక హరి, అంతర్గాం మండల మాజీ జెడ్పీటీసీ ఆముల నారాయణ, టీఎస్‌టీయూసీ నాయకుడు దామోదర్‌రెడ్డి, టీఎస్ జెన్‌కో, ట్రాన్స్‌కో, డిస్కమ్స్ ఎంప్లాయిస్ రిటైర్డ్, ఎంప్లాయిస్ సన్స్, అండ్ డిపెండెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు అహ్మద్‌బాబు, శ్రీనివాస్, కుమార్ పాల్గొన్నారు.

బీజేపీ సభ్యత్వ నమోదుపై శ్రద్ధ వహించాలి

జూలపల్లి: రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా బీజేపీని బలోపేతం చేసే కార్యక్రమంలో సభ్యత్వ నమోదుపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సభ్యత్వ నమోదు జిల్లా ఇన్‌చార్జి క్యాతం వెంకటరమణ సూచించారు. జూలపల్లిలో పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల మహేశ్ అధ్యక్షతన సభ్యత్వ నమోదు కార్యాచరణ సమావేశం నిర్వహించారు. సెప్టెంబర్ 5న సభ్యత్వ నమోదు ప్రారంభమై అక్టోబర్ 30న ముగుస్తుందని, ప్రతీ బూత్ నుంచి 200 సభ్యత్వ నమోదు చేయాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ ఇన్‌చార్జి సంపత్‌రావు, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సంపత్, నాయకులు రాజు, అజయ్, రాజయ్య, రవీందర్, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, సంజీవ్, కొమురయ్య, మహేందర్, సంజీవ్, మనోహర్ పాల్గొన్నారు.

పాఠశాలలో నాయకత్వ వేడుకలు

గోదావరిఖనిటౌన్: స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో శనివారం చిన్నారులకు నైపుణ్యం, నాయకత్వ వేడుకలు నిర్వహించారు. ప్రతిభ గల విద్యార్థులను క్లాస్, కల్చరల్ హౌస్ కెప్టెన్, హెడ్ గర్ల్ పాఠశాల గ్రూపు నాయకత్వానికి ఎంపిక చేశారు. అనంతరం నాయకత్వ బ్యాడ్జీలను అందజేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ గాలి సునీత, ఇన్‌చార్జి అరుణ, ఫర్జానా, సుష్మిత పాల్గొన్నారు.

సభకు తరలిన కార్యకర్తలు

ఫెర్టిలైజర్‌సిటీ: రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క రామగుండం నియోజకవర్గ పర్యటన సందర్భంగా రామగుండం కార్పొరేషన్ 14వ డివిజన్ అధ్యక్షుడు బూర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం భారీగా కార్యకర్తలతో సభ ప్రాంగణానికి వెళ్లారు.

హెచ్ఎంకు సన్మానం

రామగిరి: మండలంలోని ఆదివారంపేట ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందిన దామోదర్ రెడ్డిని శనివారం గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సన్మానించారు. మాజీ సర్పంచ్ మైదం కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.